
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి కొత్తగూడెం
BHADRADRI KOTHAGUDEM
5
సోమవారం, 12 మే 2025



యుద్ధం వద్దని కమ్యూనిస్టులు

చెబితే వినలేదు

- అమెరికా మాట విని కాల్పులు విరమించారు
- సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు
- లాలాపురంలో సీపీఎం నేత సంక్రాంతి మధుసూదన్‌రావు సంస్మరణ సభ
- పాల్గొన్న తమ్మినేని, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి


సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

కొణిజర్ల, మే 11 (ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్‌తో యుద్ధం సరికాదని, శాంతియుతంగా సమస్యలను పరిష్కారం చేసుకోవాలని కమ్యూనిస్టులు ముందే చెప్పినా.. కేంద్ర ప్రభుత్వం వినలేదని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ.రాఘవులు తెలిపారు. చివరికి అదే జరిగిందని, కేంద్ర ప్రభుత్వం అమెరికా మాట విని కాల్పులు విరమించిందని విమర్శించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లాలాపురంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీపీఎం సీనియర్ నేత సంక్రాంతి మధుసూదన్‌రావు సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. ఈ సభలో సీపీఎం కేంద్రం కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి రాఘవులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా మధుసూదన్‌రావు స్థూపాన్ని బీవీ రాఘవులు, మల్లు రవి ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీవీ రాఘవులు మాట్లాడుతూ పోరాట పటిమ కలిగిన గొప్ప నాయకుడు సంక్రాంతి మధుసూదన్‌రావు అని కొనియాడారు. పాకిస్థాన్‌కు భారత్‌కు మధ్య యుద్ధం జరుగుతుందని, ఈ యుద్ధం సరికాదని కమ్యూనిస్టులుగా తాము ముందే చెప్పామన్నారు. కానీ ముందు కమ్యూనిస్టులు చెప్పింది కేంద్రం వినలేదని, కానీ అమెరికా చెప్పిన మాట విన్నారన్నారు. వారు చెప్పిన తరువాతనే కాల్పుల విరమణ అమలు చేశారన్నారు. దేశానికి ఏది మంచిదో కాదో చెప్పగలిగేవారే కమ్యూనిస్టులన్నారు. దేశ సంపదను లౌకిక శక్తులకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. మన సమస్యలను మనమే పరిష్కరించుకోలేక వేరే దేశాలపై ఎందుకు ఆధారపడాలని ప్రశ్నించారు. గతంలో ప్రధాని మోదీ నాలుగు నల్లచట్టాలను తీసుకొచ్చారని, కానీ రైతు ఉద్యమాలకు తట్టుకోలేక గిలగిలలాడారన్నారు. మే 20న దేశ వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై పోరాటాలకు సిద్ధమవుతున్నామని తెలిపారు. ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని

(మిగతా 6వ పేజీలో)


సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరామ్

తెలంగాణ వచ్చాక ఉద్యమకారులను పక్కకు నెట్టేశారు

- గత పాలకులు ఉద్యమకారులను హేళన చేశారు
- టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ 6


మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

కమ్యూనిస్టులు ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తేనే బలం

- తూము సుశీలమ్మ అందరికీ ఆదర్శం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని 6

మొదలైన తునికాకు సేకరణ

- ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి
- ఏడూళ్ల బయ్యారం రేంజర్ తేజస్విని 6




బాధ్యతకు అమ్మలు... నర్సులు

- నర్సుల సేవలకు సలాం
- 100మంది రోగులకు ఒక నర్సు

నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం


6



ఎప్‌సెట్ ఫలితాల్లో న్యూవిజన్‌దే అగ్రస్థానం



విద్యార్థులతో కళాశాల చైర్మన్ ప్రసాద్

ఖమ్మం ఖానాపురంహవేలి, మే 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం విడుదల చేసిన ఎప్‌సెట్-25 ఫలితాల్లో నగరంలోని న్యూవిజన్ విద్యార్థులదే అగ్రస్థానమని కళాశాల చైర్మన్ సీహెచ్ జీకె ప్రసాద్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో 102, 109, 110, 168, 171, 311, 456, 492, 525, 534, 583 వంటి మరెన్నో ఉత్తమ ర్యాంకులు జిల్లాలోనే నెంబర్ వన్ స్థాయిలోనే కాక రాష్ట్ర స్థాయిలోనూ నెంబర్ వన్ కళాశాలగా న్యూవిజన్ నిలిచిందన్నారు. కళాశాల నుంచి అగ్రికల్చర్, ఇంజనీరింగ్ విభాగాలలో పి. సంహిత 102, ఎం. ఆకాంక్ష 109, ఆర్. శీతల్ 110, పి. ప్రణవ్ 168, ఆర్. షణ్ముఖప్రియ 171, డి. అనన్య 210, ఏ. రోషిక్‌మణిదీపక్ 311, యం. రోహన్‌శ్రీహరి 456, జి. కార్తీక్‌సాయి 492, యం. వైష్ణవి 525, యస్. స్రవంత్ 534, పి. భవిష్య 583, పి. రోహిత్ 586, మిన్‌హాజ్ ఆరా 719, కె. జస్వంత్‌రామ్ 755, యస్. భార్గవ్‌సాయి 844, యస్. మనస్విక్ 1,046, సిహెచ్. సాయిక్రిష్ణ 1,076, ఆర్. గుణదీప్ 1,185, కె. మాధురహాసిని 1,230, బి. పియూష్‌వర్ధన్‌రాథోడ్ 1,270, ఆర్. కౌషిక్ 1,340, జి. లలనికచౌదరి 1,383, డి. నరసింహ లక్ష్మీనివాస్ 1,430, ఈ. వేదసంహిత 1,461, ఎం. విశ్వక్ 1,514, షేక్. అంజుమ్ 1,622, డి. ప్రణీత 1,751, జి. అనుప్రియ 1,756, సీహెచ్. శ్రీహాస్ 1,757, యం. చరణ్‌వెంకట్ 1,840, వి. జయకాంత్ 1,849, ఐ. శ్రీహిత 1,860 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. మొత్తం 616 మంది పరీక్షకు హాజరుకాగా వారిలో 131 మందికి 5000లోపు, 184 మందికి 10వేల లోపు ర్యాంకులు సాధించారని తెలిపారు. జేఈఈ ఫలితాలలో తోపాటు ఎప్‌సెట్ ఫలితాలలోనూ న్యూవిజన్ రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంకులను పొందటం ఆనందంగా ఉందని, కళాశాల అందిస్తున్న ఉత్తమ శిక్షణకు ప్రబల తార్కాణమని అన్నారు. రాబోవు నీట్, అడ్వాన్స్ ఫలితాలలో విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను చైర్మన్‌తో పాటు డైరెక్టర్ గోపీచంద్, అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్. కార్తీక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రహ్మాచారిశ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

డాక్టర్ కావాలన్నదే లక్ష్యం: సంహిత



ఎప్‌సెట్ ఫలితాలలో బైపీసీలో రాష్ట్ర స్థాయి 102వ ర్యాంక్ రావాటం ఎంతో సంతోషంగా ఉంది. రానున్న రోజులలో డాక్టర్ కావాలన్నదే లక్ష్యంగా చదువు కొనసాగిస్తా.

ఖమ్మం నగరానికి చెందిన ఏడుకొండలు, కృష్ణవేని దంపతుల కూతురు సంహిత ఎప్‌సెట్ పలితాలలో 102వ ర్యాంక్ సాధించింది. పదో తరగతి న్యూవిజన్ పాఠశాలలో చదివి 10 పర్సంటైల్ సాధించింది. ఈ ర్యాంక్ రావాటానికి కళాశాల యాజమాన్యం, తల్లితండ్రులు ప్రోత్సాహమే కారణం.

ఎప్‌సెట్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం



ర్యాంకర్లతో కళాశాల చైర్మన్, డైరెక్టర్లు

ఖమ్మం ఖానాపురంహవేలి, మే 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం విడదల చేసిన ఎప్‌సెట్ 2025 ఫలితాల్లో నగరంలోని శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. కళాశాలకు చెందిన వి. కుశాల్ 28, వై. నిశాంత్ 61, డి. దుర్గాగుజిరి 222, ఏ. సాయితేజ 253, కె. శివానివాగ్దేవి 301, బి. రిషిత 321, ఆర్. జోష్నవ్‌కుమార్ 334, కె. సాయి విద్య వర్షిత 423, జి. సాయి ప్రణవ్ 491, కె. హసిని 575, వి. ప్రణతి 653, కె. తేజశ్వని 653, బి. ఈశ్వర్‌గుప్తా 855, యు. వశిష్ట 908, బి. మణిశిశు968, డి. శ్రీలేఖ 1,195, పి. స్మైలికారెడ్డి 1,262, కె. నిశాంత్‌రెడ్డి 1,394, ఎల్. మనోహర్ 1,422, జి. అక్షయ 1,482 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షా విధానాలకు అనుగుణంగా విద్యా ప్రణాళికలు తయారు చేసి దానికి తగిన అత్యుత్తమ స్థాయి బోధన సిబ్బందిని విద్యార్థులకు కల్పించడం వలన జాతీయ, రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. అనంతరం విద్యార్థులను చైర్మన్, డైరెక్టర్‌లతోపాటు అకాడమిక్ డైరెక్టర్ బి. సాయిగీతిక, చేతన్ మాథుర్, కృష్ణ, సీహెచ్. బ్రహ్మం, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు అభినందించారు.

సాఫ్ట్‌వేర్ కంపెనీ నెలకోల్పటమే లక్ష్యం: కుశాల్



ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ తీసుకుని రానున్న రోజుల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీ నెలకొల్పాలన్నదే నాలక్ష్యం. ఖమ్మం జిల్లా వైరా పట్టణానికి చెందిన మల్లికార్జున్‌రావు, లక్ష్మీల దంపతులు కుమారుడు వి. కుశాల్ నగరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఐపీఎల్ సూపర్-60 ప్రోగ్రాంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 2025 ఎప్‌సెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి 28వ ర్యాంక్ సాధించాడు. తల్లి గృహిణి, తండ్రి వస్త్ర వ్యాపారి. ర్యాంక్ రావటానికి కళాశాల యాజమాన్యం, పేరెంట్స్ ప్రోత్సహమే కారణమని కుశాల్ తెలిపాడు.

ఎప్‌సెట్ రిజల్ట్‌లో హార్వెస్ట్‌కు అగ్రశ్రేణి ర్యాంకులు



విద్యార్థులతో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్

ఖమ్మం ఖానాపురంహవేలి, మే 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం విడదల చేసిన ఎప్‌సెట్ 2025 పరీక్షా ఫలితాలలో నగరంలోని హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు అగ్రశ్రేణి ర్యాంకులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని విద్యా సంస్థల కరస్పాండెంట్ రవి మారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విద్యకు కళాశాల నుంచి 200ల మంది విద్యార్థులు పరీక్షకు హజరుకాగా వారిలో బి. సాయిచరణ్ 77వ ర్యాంక్, బి. సిద్దార్థ్ 193, ఎన్. రాఘవేంద్ర నవనీత్ 265, డి. శ్రీనివాస్ గౌతమ్‌రెడ్డి 336, ఎమ్. నాగయశ్వంత్ 448, ఆర్. వెంకటసాయి వర్షిత్ 724, ఎన్‌సిహెచ్ యశ్వంత్ సాయి 958 వంటి మరెన్నో అత్యుత్తమ ర్యాంకలు సాధించారని తెలిపారు. ఎంపీసీ విభాగంలో 20 మందికి 5వేలలోపు, 26 మందికి 10వేల లోపు, 50 మందికి 20వేలలోపు ర్యాంకులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో జి. రాణి ఉమాఅలేఖ్య 120, టీడీవీఎస్ నయమంజలి 161, బి. భార్గవి 202, ఎండీ అనిష ముష్కాన్ 232, సరోజ్‌రాజ్ పురోహిత్ 384 వంటి ర్యాంకులు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

సాఫ్ట్‌వేర్ జాబ్ నా లక్ష్యం..: సాయిచరణ్



ఆదివారం ప్రకటించిన ఎప్‌సెట్ పలితాలలో నగరంలోని హార్వెస్ట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన బి. సాయిచరణ్ 77వ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడాలన్నదే తన లక్ష్యం అని తెలిపాడు. తన తల్లితండ్రులు అనిల్‌కుమార్, కల్పన. కిరాణషాపు నడుపుకొంటూ చదివించారని తెలిపాడు. తల్లితండ్రులు, కళాశాల యాజమాన్యం సలహాలు, సూచనలు పాటించటంతోనే ఈ ర్యాంక్ సాధించగలిగానని పేర్కొన్నాడు

ఎప్‌సెట్ ఫలితాల్లో కృష్ణవేణి ఐఐటీ, మెడికల్ అకాడమీ విద్యార్థుల విజయఢంకా



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి, మే 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం విడుదల చేసిన ఎప్‌సెట్-25 ఫలితాల్లో ఖమ్మం నగరంలోని కృష్ణవేణి ఐఐటీ, మెడికల్ అకాడమీ విద్యార్థులు విజయ ఢంకా మోగించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. కళాశాలకు చెందిన వై. గీతికాశ్రీ 297, పి. మణిచంద్ర సాయి 558, టి. కోమలి 969, పి. సిరి మహాలక్ష్మి 974, కె. మహేష్‌బాబు 1,899, బి. జోత్స్న 2,317, పి. భార్గవి 2,387, ఎస్‌కే అబ్దుల్ సమద్ 2,548, కె. వైష్ణవి 3,019, పి. యశ్వస్వి 3,182, ఎస్‌కే ఇర్ఫాన్ 3,291, ఆర్. సీతారామకృష్ణ 4,828, కె. హాసిని 4,890. టి. దినేష్ 4,924, కె. నవ్యశ్రీ 5,411, కె. భావన 5,439, డి. స్వప్నిక 5,524, కె. కరుణశ్రీ 5,556, కె. గ్యాన మహేశ్వర్ 5,722, ఎస్. సాయి సంజన 6,442, ఈ. సుహాస్ 6,564, ఏ. సాయి నిత్విక 6,611, ఎస్‌కె. బుశ్ర 7,053, మహాతేజ 7,353, జి. పాల్ జాషువా 7,728, పి. నిఖిలేష్ 7,800, జి. ద్రోణితశ్రీ 8,075, జి. రక్షిత 8,175, ఎల్. నాగలక్ష్మి 8,360, ఎండీ సామియా సామర్ 8,538, ఎన్. వివేక్ 8,779, బి. రోహిత్ గని 8,945, జి. అఖిల 8,979, ఎ. భరత్ 9,163, టి. కృష్ణవేణి 9,514, జి. ప్రవీణ 9,519, సృష్టి సాహు 9,563, అనుమల. భరత్ 9,163, కె. మౌనిక 9,714, టి. ప్రశాంత్ 9,718, ఏ. రోహిత్ 9,843 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, డీన్ ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రభంజనం



రిషికా శర్మ



ప్రియాంక

ఖమ్మం ఖానాపురంహవేలి, మే 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం విడదల చేసిన ఎప్‌సెట్-25 ఫలితాలలో నగరంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని అకాడమీ డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్ తెలిపారు. అకాడమీకి చెందిన రిషిక శర్మ 49, బి. ప్రియాంక 98, ఎ. తరుణమ్ 229, ఎ. వర్ష 256, ఎ. ఇందు 303, సీహెచ్. క్షేత్ర 323, ఎ. సమీర 385, జె. శాలిని 449, టి. వైష్ణవి 488, టి. నాగ చరిత 505, జి. రిత్విక 699, బి. అక్షయ 758, ఎస్‌కె. సమీర్ 1,082, పి. హిమబిందు 1,091, ఎస్. వీన 1,162, హెచ్. సాయికీర్తన 1,445, బి. లోహిత 1,897, టి. సత్యఉమా నాయుడు 2,001, హుమామా 2,040, బి. మేఘన 2,077, పి. హరిష 2,123, వి. లక్ష్మీసౌవర్ణి 2,332, బి. బివన 2,389, ఆర్. అఖిల 2,392, బి. లాస్యశ్రీ 2,475, జి. రమ్య 2,960, జి. చరణ్‌దేశ్ 3,082, జి. అనిల్ 3,113, ఎన్. మహేష్‌కుమార్ 3,180, జె. సాయినేహ 3,250, బి. రుత్విక 3,614, ఎల్. అక్షయ చౌహన్ 3,755, బి. వాణి 3, 961, జి. చందన 4,558 ర్యాంకులు సాధించారని తెలిపారు.

రెజోనెన్స్ విద్యార్థుల విజయభేరి



విద్యార్థులతో కళాశాల డైరెక్టర్లు

ఖమ్మం ఖానాపురంహవేలి, మే 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం విడదల చేసిన ఎప్‌సెట్-25లో నగరంలోని రెజోనెన్స్ కళాశాల విద్యార్థులువిజయభేరి మోగించారని కళాశాల డైరెక్టర్లు ఆర్‌వీ నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావు తెలిపారు. అగ్రికల్చర్, ఇంజనీరింగ్ విభాగాలలో కళాశాలకు చెందిన ఎ. జాహ్నవి 961, పి. బిందు 1,364, బి. హన్సిక 1,842, కె. జశ్వంత్ 2,135, ఎం. సుమంత్ 2,615, ఎ. నంద 3,016, ఎం. ప్రేమ్ సాయి 4,500, డి. హన్సిక 5,005, బి. ఈశ్వర్‌వెంకట్ 5,034, బి. మాధవి 5,855, ఐ. మణిదీప్ 6,632, బి. ప్రసాద్ 7,851, బి. భగత్ 8,185, డి. ఉషశ్రీ 8,268, జె. స్వాతి 8,328 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించటానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, బోధనా అనుభవం కలిగిన మేనేజ్‌మెంట్ ఈ విజయానికి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధ్యతకు అమ్మలు.. నర్సులు

- నర్సుల సేవలకు సలాం
- 100మంది రోగులకు ఒక నర్సు
- నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

ఖమ్మం కలెక్టరేట్, మే11 (ఆంధ్రజ్యోతి): కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కొందరు రోజుల తరబడి కనీసం ఇళ్ల ముఖం కూడా చూడకుండా ఆస్పత్రిలోనే ఉంటూ వైద్య సేవలు అందించారు. కిక్కిరిసిన కొవిడ్ బాధితుల మధ్య రోజంతా తిరుగుతూ వైద్యసేవలను అందించి అగ్రస్థానంలో నిలిచారు నర్సులు. ఒక రోగికి వైద్యసేవలు అందించటంలో నర్సులే కీలకంగా వ్యవహరిస్తారు. డాక్టర్ కంటే ఎక్కువ సమయం రోగి వద్దనే నర్సులు ఉండి రోగి ఆరోగ్యం గురించి పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. అలాంటి నిష్కల్మషమైన సేవలందించే అమ్మలు మన నర్సులు. అలాంటి వారి కోసం ప్రతీ సంవత్సరం మే 12న అంతర్జాతీయ నర్సింగ్ డే నిర్వహిస్తున్నారు.

ఫ్లోరెన్స్ నైటింగేల్ గా మారిన మేరీ

లండన్ నగరంలో 12 మే 1820లో ఓ జమిందారి కుటుంబంలో జన్మించారు మేరీ. ఎంతో సేవాభావంతో పెరిగారు. 18వ శతాబ్దంలో ఫ్లోరెన్స్ పట్టణంలో క్రిమియన్ వార్(యుద్ధం) వచ్చింది. ఆ సమయంలో విద్యుత్ లేదు. యుద్ధంలో గాయపడిన సైనికులకు రాత్రి సమయంలో కూడా సేవలు చేయాలని భావించిన మేరీ తమ ఇంట్లో ఉన్న లాంథర్‌ను తీసుకొని రాత్రి సమయంలో యుద్ధ భూమిలో తిరుగుతూ గాయాలైన సైనికులకు కట్లు కడుతూ, వారికి వైద్యసేవలు అందిస్తు ఒక బృందం ఏర్పాటు చేసి విశేషమైన సేవలు అందించారు. ఈ క్రమంలో మేరీ పేరును ఫ్లోరెన్స్ నైటింగేల్‌గా ఖ్యాతి సాధించారు. ఆమే స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా నర్సింగ్ విధానం అమలులోకి వచ్చింది. ఆమె జన్మించిన రోజునే నర్సింగ్‌డేగా నిర్వహిస్తూ వచ్చారు.

ఖమ్మం జిల్లాలో నర్సుల కొరత

వైద్యశాఖలో క్షేత్రస్థాయిలో నర్సుల పాత్ర ఎంతో కీలకమైనది. ఒక రోగికి వైద్యులతో పాటుగా ఇతర సిబ్బందితో కేవలం 20శాతం వైద్య సేవలు అందితే మిగత 80శాతం వైద్య సేవలు కేవలం నర్సుల ద్వారా రోగులకు అందుతోంది. నర్సింగ్ నియామకం మేరకు ప్రతి ఐదుగురు రోగులకు ఒక నర్సును నియమించాల్సి ఉంటుంది. ప్రతీ 20మంది నర్సులకు ఒక హెడ్ నర్సును ఏర్పాటు చేయాలి. నలుగురు హెడ్ నర్సులపైన ఒక నర్సింగ్ సూపరింటెండెంట్ (గ్రేడ్-2) బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది. నర్సులు వైద్యసేవలు అందిస్తుంటే వారిని హెడ్ నర్సులు పర్యవేక్షిస్తారు. వారి పరిపాలన విషయాలను నర్సింగ్ సూపరింటెండెంట్ పర్యవేక్షిస్తారు. కానీ ఖమ్మం జిల్లా జనరల్ ఆస్పత్రిలో 630 పడకలకు 250 మంది నర్సులు పని చేస్తున్నారు. వీరిని పర్యవేక్షించాల్సిన నర్సింగ్ సూపరింటెండెట్లు 10మందికి కేవలం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. గ్రేడ్-1 నర్సింగ్ సూపరింటెండెంట్ పోస్టు శనివారమే భర్తీ చేశారు. దీంతో ఈ ఆస్పత్రితో జిల్లాలో హెడ్ నర్సులు, గ్రేడ్-2 నర్సుల బాధ్యతలను సైతం నర్సులు చేస్తున్నారు. ప్రతి 20 మంది రోగులకు ఒక నర్సు అవసరం ఉండగా ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ప్రతి వంద మంది రోగులకు ఒక నర్సు సేవలు అందిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో ప్రధానంగా ఖమ్మం, పెనుబల్లి, మధిర, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం వైద్యవిధాన పరిషత్ వైద్యశాలల్లో కేవలం 246 మంది నర్సులు మాత్రమే పని చేస్తున్నారు. ఆస్పత్రిల్లో పడకలకు తగినట్లుగా స్టాఫ్ నర్సులు నియామకం జరగటం లేదు. దీంతో నర్సింగ్ సిబ్బంది తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు.



కొవిడ్ సమయంలో సేవలందిస్తున్న నర్సింగ్ సిబ్బంది (ఫైల్)



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న నర్సులు



50 ఏళ్ల తర్వాత కలిసిన పాత స్నేహితులు

పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

ఖమ్మం ఖానాపురంహవేలి, మే 11(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కేవీఆర్ జడ్పీ పాఠశాలలో 1970-74 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఆదివారం నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాలలో ఘనంగా జరుపుకొన్నారు. 50ఏళ్ల తరువాత ఒకే వేదికపై కలుసుకోవటంతో ఒకరినొకరు పలుకరించుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆదివారం మదర్స్‌డే కావటంతో న్యూవిజన్ విద్యా సంస్థల చైర్మన్ సీహెచ్‌జేకే ప్రసాద్ మాతృమూర్తిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

కమ్యూనిస్టులు ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తేనే బలం

- తూము సుశీలమ్మ అందరికీ ఆదర్శం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

బోనకల్, మే 11(ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టులు ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తేనే ప్రజల్లో బలం పెరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయనపేట గ్రామంలో ఆదివారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సంస్మరణ సభలో కూనంనేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం తమ జీవితాలనే త్యాగం చేసిన అమరజీవి కామ్రేడ్ తూము ప్రకాశరావు, సుశీలమ్మ దంపతుల సేవలు ఆదర్శప్రాయమన్నారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొని భూస్వామ్యులకు వ్యతిరేకంగా పోరాడిన భర్త అడుగుజాడల్లో నడిచి సుశీలమ్మ సేవలు చిరస్మరణీయమన్నారు. నాడు కమ్యూనిస్టులంటే గౌరవం ఉండేదని, కాలక్రమేణా డబ్బు రాజకీయాలు నడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టుల బలం తెలిసిన పార్టీలు తమతో పొత్తు పెట్టుకునేవారని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కొంత తేడా వచ్చిందన్నారు. మధిరలో గతంలో సీపీఎం ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించేవారని, తమ పార్టీ కూడా బాగానే ఉందని నాటి రాజకీయాలను గుర్తు చేశారు. దేశంలో ఏ మూలకు వెళ్లినా కనపడే జెండా కమ్యూనిస్టులదేనన్నారు. ప్రజలకు సమన్యాయం అందించే లక్ష్యంతో ఆవిర్భవించిన ఎర్రజెండాకు ప్రజలకు వీడదీయరాని అనుబంధం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ప్రకాశరావు వారసురాలిగా బత్తినేని నీరజ, ఆమె భర్త నాగ ప్రసాదరావు, ప్రకాష్, రాకేషులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, టీడీపీ, బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు బాగం హేమంతరావు, తోట రామాంజనేయులు, జమ్ముల జితేందర్‌రెడ్డి, దండి సురేష్, పోతినేని సుదర్శన్‌రావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, వాసిరెడ్డి రామనాధం, రంగిశెట్టి కోటేశ్వరరావు, బెజవాడ రవి, అప్పారావు పాల్గొన్నారు.

తెలంగాణ వచ్చాక ఉద్యమకారులను పక్కకు నెట్టేశారు

- టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

ఖమ్మం చర్చికాంపౌండ్, మే11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకుదెరువు ఉంటుందనుకున్నామని, కానీ రాష్ట్రం ఏర్పడ్డాక గత పాలకులు తెలంగాణ ఉద్యమకారులను పక్కకు నెట్టేశారని తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ విమర్శించారు. ఖమ్మంనగరంలో టీజేఎస్ నూతన కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత కేసీఆర్ మాత్రమే తెలంగాణ సాధకుడని ఉద్యమకారులను హేళన చేసి బలవంతంగా పక్కకు నెట్టివేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో క్రియాశీలక పాత్ర పోషించడమే తమ పార్టీ ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటుచేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్న నాయకులకు ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుందన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన వారిలో తాము ముందు వరుసలో ఉన్నామన్నారు. కానీ ఇప్పుడు చివరి వరుసలోకి నెట్టివేయబడటానికి గత పాలకుల కుటిలత్వమే కారణమన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కాస్త గుర్తింపు దక్కిందన్నారు. శాసనమండలిలో తాను ఉద్యమకారుల గురించి లేవనెత్తానన్నారు. ప్రతి ఉద్యమకారుడికి 250గజాల స్థలం ఇస్తామని హామీ ఇచ్చినట్టు కోదండరాం తెలిపారు. ఉద్యమకారులు మిగిలిన హామీల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియచేసి అమలయ్యేలా ప్రయత్నిస్తానని తెలిపారు. రాజకీయలు డబ్బు చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగాలని కోరారు. కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ సర్దార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధం వద్దని కమ్యూనిస్టులు చెబితే వినలేదు

(5వ పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. సంక్రాంతి మధుసూదన్‌రావు లాంటి పోరాటయోధుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ తదితరులు ప్రసంగించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, హక్కుల కోసం పోరాడిని నిజమైన కమ్యూనిస్టు సంక్రాంతి మధుసూదన్‌రావు అని సీపీఎం కేంద్రకమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ మధుసూదన్‌రావు చివరి వరకు ప్రజల కోసమే ఆలోచించిన మంచి కమ్యూనిస్టు అని కొనియాడారు. కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్తేలేదన్నారు. భవిష్యత్తులో కమ్యూనిస్టులు ఇంకా బలపడాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి మధుసూదన్‌రావు రాజకీయంగా అందరికి ఆదర్శప్రాయుడని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. ఆయన తనకు ఎన్నో రాజకీయ సలహాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఒక సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో చెప్పగలిగే వ్యక్తి మధుసూదన్‌రావు అని తెలిపారు. ఆయన తనకు రాజకీయ గురువుగా కొనియాడారు. సంస్మరణ సభ సందర్భంగా కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సభలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్, ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, సీపీఐ వైరా డివిజన్ కార్యదర్శి యర్రాబాబు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, మాచర్ల భారతి, మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, సీపీఎం నేతలు కొప్పుల కృష్ణయ్య, బుగ్గవీటి సరళ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మొదలైన తునికాకు సేకరణ



తునికాకు కోస్తున్న మహిళ

కరకగూడెం, మే 11(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లాలో గిరిజనుల వేసవి పంట అయిన తునికాకు సేకరణ ఆదివారం ప్రారంభమైంది. పలు గిరిజన గ్రామల ప్రజలు తెల్లవారు జామునే అడవికి వెళ్లి ఆకు సేకరించారు. సేకరించిన తునికాకును ఇంటి వద్ద కుటుంబ సభ్యులు కలిసి 50ఆకుల చొప్పున కట్టలు కల్లాల్లో ఆరబోసి విక్రయిస్తారు. మారుమూల ఏజెన్సీ గ్రామాల ప్రజలకు తునికాకు సేకరణ వేసవి పంటగా భావిస్తారు. పినపాక నియోజకవర్గంలో మొత్తం కోటి 54 లక్షలు సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు ఐదు యూనిట్లను అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం 5 యూనిట్లకు గాను 110 కల్లాలను ఏర్పాటు చేశారు.

ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి
తేజస్వి, ఏడూళ్ల బయ్యారం రేంజర్

ప్రజలు తునికాకు సేకరణకు వెళ్లిన సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. పాములు, వన్యప్రాణుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. అడవిలోని దూర ప్రాంతాలకు వెళ్లే వారు ఒంటరిగా వెళ్లవద్దు. గుంపులుగా వెళ్లాలి. తూనికాకు సేకరణకు వెళ్లినవారు అడవిలో నిప్పు అంటించడం వంటివి చేయకూడదు. వన్యప్రాణులకు హాని కలిగించవద్దు.

కన్నుల పండువగా గిరి ప్రదక్షిణ





నృసింహస్వామి గిరిప్రదక్షిణ దృశ్యాలు

ఖమ్మం ఖానాపురం హవేలి, మే 11(ఆంధ్రజ్యోతి): స్వయంభు దివ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న స్థభాంద్రి లక్ష్మీ నరసింహస్వామి (గుట్ట) గిరి ప్రదక్షిణ ఆదివారం కనుల పండువగా జరింది. ఆలయ అర్చక బృందం, దేవాదాయ శాఖ అధికారులు, భక్త బృందాల ఆధ్వర్యంలో వేలది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని ప్రత్యేక పల్లకిలో గిరి ప్రదక్షిణలో ఊరేరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరహరి నర్సింహాచార్యులు, రామకృష్ణా చార్యులు, శ్రీనివాసచార్యులు , ఆలయ కార్యనిర్వాహణ అధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, దేవాదాయ శాఖ అధికారులు, భక్తబృందాల ఆధ్వర్యంలో స్వామి వారి గిరి ప్రదక్షణ సాగింది. గిరి ప్రదక్షిణ నిర్వహించిన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు రాకుండ పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవటంతో గిరి ప్రదక్షిణ ప్రశాంతంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం ప్రతి నెలా స్వామి వారి జన్మ నక్షత్రం రోజన స్థంభాద్రి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో, అర్చక బృందం తెలిపింది. ఫిబ్రవరి 18న మొట్టమొదటి సారి ప్రారంభించిన గిర ప్రదక్షిణకు భక్తుల నుంచి అనూహ్య స్పందన రావటంతో ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్రం రోజున అశేష భక్త జనుల నడుమ స్వామివారి గిరి ప్రదక్షణ నిర్వహించటం జరుగుతుందని ఆలయ ఈవో తెలిపారు. ఈ గిరి ప్రదక్షిణ సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమై రాత్రి 8 గంటల వరకు నిర్వహించారు. స్వామి కొండ చుట్టూ జయకేతనాలతో స్వామి నామకీర్తనల నడుమ భక్తి భావంతో భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ఆలయం నుంచి గిరి ప్రదక్షణ ప్రాంభమై గుట్ట చుట్టూ తిరుగుతూ గుట్ట పైకి గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ప్రదక్షిణ అనంతరం కొండపై ప్రత్యేక వేదికపై స్వాతి నక్షత్ర జ్యోతిని వెలిగించి భక్తులు దివ్యజ్యోతి దర్శనం చేసుకున్నారు.

టీడీపీకి పూర్వవైభవానికి కృషి

కల్లూరు, మే11 (ఆంధ్రజ్యోతి) తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెచ్చేలా కృషి చేస్తామని సత్తుపల్లి నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు కేతినేని హరీష్ అన్నారు. ఆదివారం కల్లూరులో టీడీపీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తెలుగుదేశం నుంచి ఎంతమంది నాయకులు పదవులు అనుభవించి బయటకు వెళ్లిన నేటికి కార్యకర్తలు అండగా నిలిచారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీని బలోపేతం చేస్తూ గ్రామ గ్రామాన పార్టీ జెండాను రెపరెపలాడేలా చేస్తామన్నారు. ఏపీలోని కడపలో ఈ నెల 26 నుంచి 28 వరకు జరగనున్న టీడీపీ జాతీయ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హరీష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా నాయకులు కాకర్ల రంగారావు, జాస్తి శ్రీనువాసరావు, మండల నాయకులు పొట్రు శ్రీనువాసరావు, బానోతు చిట్టిబాబు, కట్టా గోపాలరావు, నాయకులు ఏడుకొండలు, కొండపల్లి మహేశ్వరరావు, ఆళ్లా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

15న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

మండల పరిధిలోని యజ్ఞనారాయణపురంలో ఈ నెల 15న టీడీపీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జరగనున్నదని సత్తుపల్లి నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు కేతినేని హరీష్, జిల్లా నాయకులు కాకర్ల రంగారావు, జాస్తి శ్రీనువాసరావు తెలిపారు. నందమూరి వారసుడైన రామకృష్ణ ఈ విగ్రహాన్ని ఆవిష్కారణ చేయనున్నారని వారు చెప్పారు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం చేపట్టాలి

ఖమ్మం లీగల్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా కోర్టులలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం చేపట్టకపోవటంతో కోర్టులలో కేసుల విచారణలో తీవ్ర జాప్యం, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి గొల్లపూడి రామారావు అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి ఖాళీగా ఉన్నటువంటి పీపీలు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పోస్టులను తక్షణమే నియమించేలా చూడాలని గతంలో ఎన్నో సార్లు తెలిపినా స్పందించినందున ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో పాటు అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదులతో పాటు ఏపీపీవోల నియామకాలు వెంటనే చేపట్టాలని కోరారు.

పక్షులు, జంతువులను కాపాడుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న సీపీ, డీఫ్‌వో

ఖమ్మం సంక్షేమ విభాగం, మే 11(ఆంధ్రజ్యోతి): వేసవి కాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ పక్షులు, జంతువుల సంరక్షణపై ఒక్కసారి ఆలోచించాలని ఖమ్మం పోలీసు కమిషనర్ సునీల్‌దత్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ విక్రమ్‌సింగ్ కోరారు. పక్షులకు వేసవి నీళ్ల తొట్లు ఏర్పాటు చేయాలని, జంతువుల వేట నిర్మూలన జరగాలని పిలుపునిస్తూ ఆదివారం ఖమ్మం లకారం నుంచి అర్బన్ పార్కు వరకు 'వీల్స్ ఫర్ వింగ్స్' నినాదంతో సైకిలింగ్ నిర్వహించారు. పోలీసు కమిషనర్ సునీల్‌దత్, డీఎఫ్వో సిద్దార్థవిక్రమ్‌సింగ్ సైకిలింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం అర్బన్ పార్కులో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా డీఎఫ్వో సిద్దార్థవిక్రమ్‌సింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి నివాసం ముందు పక్షుల తాగునీటి కోసం ఓ గిన్నెలో నీళ్లు పెట్టాలన్నారు. సేవ్ ఫారెస్ట్ సేవ్ నేషన్, సేవ్ వాటర్ సేవ్ ప్లాంట్స్ వంటి పర్యావరణ సంబంధిత ప్ల కార్డులను ప్రదర్శించారు. ఎఫ్ డీవో మంజుల తదితరులు పాల్గొన్నారు.

తుంబూరులో ముగిసిన బ్రహ్మోత్సవాలు



ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సత్తుపల్లి, మే11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంబూరులో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలోని శ్రీ భూసమేత శ్రీ లక్ష్మీ నృసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రితో ముగిశాయి. అంగరంగ వైభవంగా సాగిన బ్రహోత్సవాలలో భాగంగా సాయంత్రం ఆలయ అర్చకులు తిరునఘరి పవన్‌కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ధ్వజరోహణ, శ్రీ భూసమేత శ్రీ లక్ష్మీ నృసింహస్వామివారి ద్వాదశ ఆరాధన (12ప్రదక్షిణలు) అనంతరం స్వామివారి ఏకాంత సేవ, పండిత సత్కారం, ఆశీర్వచనం, ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, చర్ణోత్సవం, వసంతోత్సవం, అవబృతోత్సవం (సుదర్శన చక్రస్నానం) పూర్ణాహుతి, ప్రదక్షిణ, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు.

నేత్రపర్వంగా ధ్వజారోహణం



నృసింహస్వామి ఆలయంలో ధ్వజారోహనం

భద్రాచలం, మే 11(ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో ఆదివారం నరసింహ జయంతిని పురస్కరించుకొని స్వామి వారికి పంచామృతాభిషేకాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం, ఎదుర్కోలు కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సమయంలో సంతానార్థుల కోసం ధ్వజారోహణం అనంతరం మహిళలకు గరుడముద్దలను వైదిక సిబ్బంది అందజేశారు. సోమవారం శ్రీ యోగనందలక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు కోటి శ్రీమన్నారాయణాచార్యులు, ముఖ్య అర్చకులు అమరవాది మధుసూదన చార్యులు,అర్చకులు సౌమిత్రి శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

పాల్వంచ, మే 11 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై పాల్వంచ రూరల్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని రేగులగూడెంకు చెందిన ముక్కటి సంతోష్(24) ఏ పని చేయకుండా ఇంటిపట్టున ఉంటున్నాడు. ఈ మధ్య కాలంలో మద్యానికి బానిసయ్యాడు. రెండు నెలల క్రితం తన తల్లి అనారోగ్యంతో మృతి చెందటంతో మనోవేధనకు గురై శనివారం రాత్రి ఇంట్లోని పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అనంతరం వాంతులు చేసుకుంటుండగా కుటుంబ సభ్యులు గమనించి అతనిని పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలకు అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుత్రికి తరలించారు. కొద్ది సేపటికే చికిత్స పొందుతూ అతను మృతి చెందాడు. మృతుడి సోదరి రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సురేష్ తెలిపారు.

తీవ్ర అస్వస్థతో వ్యక్తిమృతి

కారేపల్లి మే11(ఆంధ్రజ్యోతి)మండల పరిధిలోని పోలంపల్లి పంచాయతీలోని నాగయ్యగుంపులో అదివారం పొడుగు శేషగిరి(32)అనేవ్యక్తి తీవ్రఅస్వస్థతో మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన శేషగిరి శనివారం వాంతులు, విరోచనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో కుటంబసభ్యులు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్సపొందుతూ మృతిచెందాడు. అయితే వైద్యుల అలసత్వంతోనే మృతిచెందాడని, శేషగిరి వడదెబ్బతగలడంతోనే మృతిచెందిన్నట్లు ఆరోపించారు. మృతదేహానికి పోస్టుమార్టం చేయాలని పట్టుపట్టారు. పట్టించుకోకపోవడంతో శేషగిరి మృతదేహన్ని ఇంటికి తీసుకవచ్చి అంత్యక్రియలుచేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

వృద్ధులపైకి దూసుకెళ్లిన కారు

సత్తుపల్లిరూరల్, మే11 (ఆంధ్రజ్యోతి): ఇంటి బయట నిల్చున్న ఇద్దరు వృద్ధుల పైకి కారు ఒకటి దూసుకెళ్లిన ప్రమాదంలో తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం సత్తుపల్లి మండలం బుగ్గపాడులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన క్షతగాత్రులు గడ్డం కన్నప్ప, తాటి వీరమ్మలు తెలిపిన వివరాల ప్రకారం... తమ ఇళ్ల ముంగిట నిల్చోని ఉన్నారు. ఆంధ్రాలోని చాట్రాయికి చెందిన ఓరుగంటి వెంకట్రావ్ తన కారులో నూతన వధూవరులను భద్రాచలం పుణ్యక్షేత్ర దర్శనానికి తీసుకెళ్లి స్వగ్రామానికి వస్తుండగా బుగ్గపాడు చేరుకున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ అదుపుతప్పిన కారు సదరు వృద్ధులపైకి దూసుకెళ్లగా వృద్ధులకు చెరోక కాలు విరిగింది. సమాచారం అందుకున్న 108వాహనం అక్కడికి చేరుకోగా క్షతగాత్రులను ఈఎంటీ గొల్లమందల కృష్ణ, పైలట్ ఏకాంత్‌లు ప్రథమ చికిత్స అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇరువురిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించగా పోలీసులు వివరాలు సేకరించారు.

సోలార్ లైట్ల చోరీ

వైరా, మే 11 (ఆంధ్రజ్యోతి): వైరా రిజర్వాయర్ ఆనకట్ట సుందరీకరణలో భాగంగా ఏర్పాటుచేసిన సోలార్ లైట్లు అగంతకుల చేతిలో ధ్వంసమవుతున్నాయి. ధ్వంసం చేసిన సోలార్ లైట్ల స్తంభాలు, బ్యాటరీలను చోరీ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగానికి చీమకుట్టినట్లు కూడా లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఒకటిన్నర కిలోమీటర్ల దూరం ఉన్న రిజర్వాయర్ ఆనకట్టపై అలాగే బతుకమ్మ ఘాట్‌లో మూడేళ్ల కిందట ఈ సోలార్ లైట్లను ఏర్పాటుచేశారు. కొన్నినెలలపాటు సోలార్ లైట్లు వెలుగులు పంచాయి. ఆతర్వాత అగంతకుల కన్ను వీటిపై పడింది. సోలార్ లైట్లను ధ్వంసం చేసి వాటిలోని బ్యాటరీలను అపహరించటం మొదలైంది. దాదాపు 50కుపైగా సోలార్ లైట్లను పగులగొట్టి వాటిలో బ్యాటరీలను ఇతర పరికరాలను తస్కరించారు. ఆతర్వాత నుంచి ఏకంగా సోలార్ లైట్ల స్తంభాలకే ఎసరు పెట్టారు. ఆనకట్ట పైభాగం నుంచి వేసిన సోలార్ లైట్ల స్తంభాలను మధ్యభాగం వరకు కట్ చేసి అపహరించుకుపోయారు. ఇప్పటికే ఏడెనిమిది స్తంభాలను సగంవరకు కత్తిరించుకుపోయారు. మూడురోజుల కిందట ఒక సోలార్ లైట్ స్తంభాన్ని మధ్యవరకు కట్‌చేసి ఆనకట్టపై పడవేశారు. సోలార్ లైట్‌లోని బ్యాటరీని కాజేశారు. ఆనకట్టపై విరిగిపోయిన సోలార్ స్తంభం పడి ఉన్నప్పటికీ దాన్ని జాగ్రత్తపరిచే వారే కరువయ్యారు. ఒకట్రెండు రోజుల తర్వాత సోలార్ లైట్, స్తంభం సహా అపహరించుకుపోయారు. మూడు సంవత్సరాలకే సగానికిపైగా సోలార్ లైట్లు అగంతకుల ధ్వంసానికి గురయ్యాయి. ఆనకట్ట ప్రాంతాన్ని ఇంకా విస్తృత స్థాయిలో సుందరీకరణ చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తారని స్థానికులు భావిస్తుండగా అందుకు భిన్నంగా ఏర్పాటుచేసిన సోలార్ లైట్లు చోరీకి గురవుతున్నాయి.

నాలుగు పాడిగేదెల మృత్యువాత

ముదిగొండ, మే 11 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం ఢీకొని నాలుగు పాడిగేదెలు మృతిచెందిన సంఘటన ఖమ్మం-కోదాడ నేషనల్ హైవేపై ముదిగొండ వద్ద శనివారం రాత్రి చోటుచేసుంది. ముదిగొండ గ్రామంలోని వినోద్‌బాబుకు చెందిన రెండు గేదెలు, వెంకటాపురం గ్రామంలోని కోటి ఉపేందర్‌కు రెండు గేదెలు శనివారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతిచెందాయి. వీటి విలువ రూ.రెండులక్షల ఉంటుందని బాధిత రైతులు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కుటుంబాలు

రఘునాథపాలెం, మే 11(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి గ్రామంలోని చెర్వులకు నీరు చేరి వ్యవసాయానికి సాగునీటి కష్టాలు తొలిగాయని అందుకోసమే బీఆర్ఎస్ పార్టీ నుంచి 20 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాంకుడోత్ దీప్లానాయక్ పేర్కొన్నారు. ఆదివారం చిమ్మపూడిలో గ్రామశాఖ అధ్యక్షులు జోనేబోయిన పాపయ్య నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నుంచి గ్రామ నాయకులు దశరథ రవి, షేక్ షరీఫ్, మహ్మద్ రజబ్‌ఆలీ, దుండేటి నాగిరెడ్డితో పాటుగా పలు కుటుంబాలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిని ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి స్వాగతించారు.

శంకరగిరితండాలో ఫ్లెక్సీల కలకలం

నేలకొండపల్లి, మే11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని శంకరగిరితండాలో ఆదివారం జరిగిన సీతారామచంద్రస్వామి సమేత లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలతో పాటుగా ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవంలో మంత్రి పొంగులేటి ఫోటోతో పాటుగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ ఫోటో కలిపి కాంగ్రెస్ కార్యకర్తలు కట్టిన ఫెక్సీ కలకలం రేపింది. అంతే గాకుండా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఫెక్సీలు కట్టి మంత్రి శ్రీనివాసరెడ్డి ఫెక్సీలు తొలుత కట్టలేదని తెలుస్తున్నది. తండానుంచి సమాచారం అందుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు, మండ్రాజుపల్లి కొత్తూరుకు చెందిన నెల్లూరి భద్రయ్య హుటాహుటిన తండా చేరుకుని కార్యకర్తలతో మంత్రి ఫెక్సీలు కట్టించారని తెలుస్తున్నది. ధ్వజస్థంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి ఫెక్సీలు ఎక్కువగా కనపడటం కూడా చర్చకు దారి తీస్తున్నది. మంత్రి పొంగులేటి ఈవిషయమై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా ప్రారంభమైన ఏజేఆర్ ఆటోమోటివ్స్

ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



షోరూంను ప్రారంభిస్తున్న నరేందర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులో విట్స్ కళాశాల ఎదురుగా బుల్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఏజెఆర్ ఆటోమోటివ్ షోరూం ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి బుల్ మిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌత్ జోన్ హెడ్ వి సోమసుందరం, బుల్ మిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్టేట్ హెడ్ ఎస్ సురేష్ బాబు, షోరూం అథరైజ్డ్ డీలర్ అంబటి జోజిరెడ్డితో కలిసి ప్రారంభించారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బుల్ కంపెనీ ఒక స్టాండర్డ్ పోర్టు, స్టాండర్డ్ క్వాలిటీ, మంచి పెర్ఫార్మెన్స్‌తో ఉంటుందని తెలిపారు. కంపెనీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. లోడ్ వర్క్స్‌గానీ, ఇసుక వర్క్స్‌గానీ, మట్టి పనులకు ఎక్కడ అవసరం ఉన్నా ఈ కంపెనీని తప్పకుండా ఉపయోగించు కోవచ్చని తెలిపారు. జోజిరెడ్డి మాట్లాడుతూ బుల్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్‌తో గంటకు లీడర్ డీజిల్ ఆదా అవుతుందన్నారు.

ఇతర వెహికిల్స్‌కన్నా మెరుగైన పనితీరు, మెరుగైన క్వాలిటీతో ఉంటుందని తెలిపారు. సేవలు అవసరం ఉన్నవారు వెహికిల్ డెమో బుక్ చేసుకోవాలని కోరారు. అలాగే సర్వీస్ విషయంలో కూడా వంద శాతం క్వాలిటీతో అందిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ జగ్గారెడ్డి, సంతోష్, కంపెనీ ప్రతినిధులు, సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు నియోజకవర్గంలో రేపు.. డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

ఇల్లెందు, మే 11 (ఆంధ్ర జ్యోతి): ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం ఇల్లెందు నియోజకవర్గంలో పర్యటించి పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో ఐటీడీఏ నిధులతో చేపట్టిన పనులు ప్రారంభిస్తారని వెల్లడించారు. తొలుత బయ్యారం మండలంలో లక్ష్మీనరసింహపురంలో రూ.298 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు, పాకాలవాగుపై గొల్లగుడెం వద్ద రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి పనులకు, రామచంద్రాపురం, కొమ్మవరం గ్రామాల్లో రూ.596 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు శంకుస్థాపనలు చేస్తారని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. అనంతరం టేకులపల్లి మండలంలో బేతంపూడి బద్రుతండ నుంచి అబ్బిరెడ్డిగుడెం వరకు రూ.165 లక్షలతో బీటీ రోడ్డు పనులకు. ముత్యాలంపాడు వద్ద రూ.115 లక్షల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం కోయాగుడెం సింగరేణి కాలరీస్‌ని పరిశీలిస్తారని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భట్టి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆదివాసీ యువతికి ఓయూ డాక్టరేట్



భద్రాచలం, మే 11 (ఆంధ్రజ్యోతి): భద్రాచలానికి చెందిన ఈసం జ్యోతిర్మయికి ఉస్మానియా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ లభించింది. భౌతికశాస్త్రంలో ఆమె సమర్పించిన పరిశోధనాత్మక గ్రంధానికి డాక్టరేట్ ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కుమార్తె అనురాధ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పీహెచ్‌డీ (అర్ఫ్) పూర్తి చేసిన మొదటి ఆదివాసీ మహిళ కాగా భౌతికశాస్త్రంలో డాక్టరేట్ సాధించిన ఆదివాసీగా జ్యోతిర్మయి రికార్డు సృష్టించారు. ఆమె తండ్రి అనంతయ్య భద్రాచలం పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. జ్యోతిర్మయికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

హామీల అమలులో విఫలం



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం సంక్షేమ విభాగం, మే 11(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం చెందిందని సీపీఎం కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. నూతనంగా చేయూత పించన్లు అమలు చేయటం లేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని, మహిళలకు మహాలక్ష్మీ పథకం ద్వారా రూ.2,500 ఇవ్వాలని కోరుతూ ఈ నెల 17న ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నా మని తెలిపారు. డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ మాట్లాడుతూ కేఎంసీ కార్యాలయం ముట్టడికి భారీగా జనసమీకరణ జరపాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. నాయకులు యర్రా రంజిత్, యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, సైదులు, హిమామ్, మద్ది సత్యం, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలంలో జూలూరుపాడు వ్యక్తి మృతి

జూలూరుపాడు, మే 11(ఆంధ్రజ్యోతి): తల్లితో కలసి దైవదర్శనానికి వెళ్లిన జూలూరుపాడు గ్రామానికి చెందిన తెలికచర్ల రాకేష్‌శర్మ(33) గుండెపోటుతో ఆదివారం అరుణాచలంలో హఠాన్మరణం చెందాడు. మాతృ దినోత్సవం రోజున ఈ సంఘటన చోటుచేసుకోవటంతో గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జూలూరుపాడు గ్రామానికి చెందిన రాకేష్‌శర్మ హైదరాబాద్‌లోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. వేసవి సెలవులు కావడంతో కొన్ని రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలసి జూలూరుపాడులోని తల్లిదండ్రుల వద్దకు వచ్చారు. కాగా అతడి భార్య శ్వేతకు ఎంబీఏ పరీక్షలు ఉండటంతో నాలుగు రోజుల క్రితం పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో రాకేష్ శుక్రవారం తన తల్లి భవానిని తీసుకుని అరుణాచలం బయటుదేరి వెళ్లారు. తల్లితో కలిసి ఆయన శనివారం సాయంత్రం అరుణాచలంలో గిరి ప్రదక్షిణ ప్రారంభించి తెల్లవారుజామున పూర్తిచేశారు. ఉదయం ఇద్దరు కలసి స్వామివారిని దర్శించుకుని ఆలయంలో నుంచి బయటకు వచ్చారు. తనకు చాతీలో నొప్పిగా ఉందని తల్లి భవానికి చెప్పాడు. దీంతో తల్లి కుమారుడు రాకేష్‌ను ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మార్గం మధ్యలోనే అతడు మృతి చెందాడు.

నేడు నేలకొండపల్లి మండలంలో పొంగులేటి పర్యటన

తిరుమలాయపాలెం, మే11 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలంలో పర్యటించనున్నట్టు మంత్రి కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకరరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీచేస్తారన్నారు. అనంతరం మండలంలోని గోపాయిగూడెంలో ప్రాథమిక పాఠశాల అదనపు గదుల నిర్మాణంకు శంకుస్థాపన, మేడిదపల్లి, తిమ్మక్కపేట, ఎర్రగడ్డ గ్రామాల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం ఆయా గ్రామాల్లో జరిగే సభల్లో ప్రసంగిస్తారన్నారు అధికారులు, పార్టీ ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.



విద్యుత్‌తీగలను తొలగించిన సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

దుమ్ముగూడెం మే 11 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లిలో ఆదివాసీ రైతు రేసు ఆదినారాయణమూర్తి పొలం మీదుగా ఏళ్ల తరబడి వేలాడుతున్న విద్యుత్ తీగల తొలగింపు ప్రక్రియను విద్యుత్ సిబ్బంది ఆదివారం ప్రారంభించారు. ఈనెల 9 న 'ఆంధ్రజ్యోతి'లో పొలంలో వేలాడుతున్న విద్యుత్‌వైర్లు అనే వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. స్పందించిన ఏఈ మోహన్‌రెడ్డి సమస్య పరిష్కారం కోసం తన సిబ్బందిని పంపారు. అలాగే గిరివికాస్‌లో మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్ కనక్షన్ విషయాన్ని పరిష్కరిస్తానని తెలిపారు.

వాటిని తొలగించేదెవరు?

- రోడ్లపై అడ్డంగా విద్యుత్ స్తంభాలు
- తొలగించని అధికారులు
- శాఖల మధ్య సమన్వయ లోపం
- విద్యుత్ అధికారులు చూసుకుంటారు: పీఆర్ ఏఈ
- దరఖాస్తు చేస్తే తొలగిస్తాం: విద్యుత్‌శాఖ ఏఈ

ఆళ్లపల్లి, మే 11(ఆంధ్రజ్యోతి): ఆళ్లపల్లి, మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసిన సీసీ రోడ్లపై అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడంలో పంచాయతీరాజ్‌శాఖ, విద్యుత్ శాఖ అధికారులు ఎవరికి వారే యమునా తీరే.. అన్నట్టుగా ఉన్నారు. సీసీ రోడ్డు పనులు సమయంలో ఆయా అధికారులు రోడ్డుపై అడ్డంగా ఉన్న స్తంభాలను తొలగించాలని సంబంధిత కాంట్రాక్టర్లను ప్రశ్నించకపోవడంతో ఇష్టానుసారంగా పనులు చేసి చేతులు దులుపుకుని వెళ్లిపోయారు. దీంతో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆళ్లపల్లి, గుండాల మండలంలోని మారుముల గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు సీసీ రోడ్డు నిర్మాణానికి ముందు రోడ్డుపై అడ్డంగా ఏది లేకుండా చూసి సీసీరోడ్డు వేయాల్సి ఉంటుంది. కాని అలా జరుగలేదు. రోడ్డుపై ఉన్న స్తంభాలు తీసేయాలని కొందరు ప్రశ్నించినప్పటికి దాటివేసి రోడ్డు పోశారని కొందరు గ్రామస్థులు ఆరోపించారు. దాంతో అటుగా వెళ్లే పెద్దవాహనదారులకు స్తంభాలు ఆటంకంగా ఉన్నాయిని డ్రైవర్లు అంటున్నారు. సీసీ రోడ్డుపై అడ్డంగా ఉన్న స్తంభాలను చూసి ఇదెం పనితీరు అని వచ్చిపోయేవారు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై అడ్డంగా, ఇబ్బందిగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం

విద్యుత్ అధికారులు చూసుకుంటారు
పీఆర్ డీఈ రామనాథం

సీసీ రోడ్లపై ఇబ్బందిగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడంలో విద్యుత్ అధికారులు చూసుకుంటారు, రోడ్లపై విద్యుత్ స్తంభాలు అడ్డంగా ఉన్నట్లుగా ఆ విషయం నా దృష్టికి రాలేదన్నారు.

దరఖాస్తు చేసుకుంటే స్తంభాలు తొలగిస్తాం
విద్యుత్ శాఖ ఏఈ జగదీష్

సీసీ రోడ్డు నిర్మాణానికి ముందుగా, రోడ్డుపై అడ్డంగా విద్యుత్ స్తంభాలు ఉన్నాయని ఆయా శాఖ అధికారి, కాంట్రాక్ట్ స్తంభాలు తొలగించాలని విద్యుత్ శాఖకు దరఖాస్తు పెట్టుకుంటే, దానిని పరిశీలించి, అంచనా విలువ వేసి తొలగిస్తామన్నారు.

ఎప్‌సెట్‌లో బ్రిలియంట్ విజయకేతనం



బూర్గంపాడు, మే 11(ఆంధ్రజ్యోతి): బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఆదివారం ఎప్‌సెట్ ఫలితాలలో విజయకేతనం ఎగరవేశారు. ఇంజనీరింగ్ విభాగంలో రస్మితరెడ్డి 8688వ ర్యాంకు, వినయ్‌శరణ్ చౌదరి 11522వ ర్యాంకు సాధించారు. అగ్రికల్చరల్, ఫార్మసీ విభాగంలో సాత్విక 20143వ ర్యాంకు, ఎస్‌కె సన 21406వ ర్యాంకు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డా.బీఎస్‌ఆర్ అభినందించారు. విద్యార్థులకు మెమొంటోలు అందజేసి మంచి ఫలితాలు సాధించేందుకు సహకరించిన తల్లితండ్రులకు, అధ్యాపకులకు దన్యవాదాలు తెలిపారు.

రహదారి నిర్మాణం కోసం ధర్నా

దుమ్ముగూడెం మే 11 (ఆంధ్రజ్యోతి): చిన్నార్లగూడెం-డి కొత్తగూడెం ఆర్‌అండ్‌బీ రహదారిని నిర్మించాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో బాధిత గ్రామాల ప్రజలు ఆదివారం నిరసన తెలిపారు. సుమారు ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన మెటల్ రహదారి పూర్తిగా ధ్వంసమైందన్నారు. నూతన రహదారి నిర్మాణం మంజూరైందని ప్రచారం జరుగుతుండగా, రెండేళ్లుగా నిర్మాణం ముందుకు కదలడం లేదన్నారు. అధ్వానంగా తయారైన రహదారిని నిర్మించాలని కోరారు. ప్రజాపంథా డివిజన్ నాయకుడు సాయన్న, పెదముత్తయ్య, లక్ష్మయ్య, కామరాజు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఇల్లెందు టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): పూర్వ విద్యార్థులు సుమారు 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఇల్లెందు పట్టణంలోని జేబీఎస్ పాఠశాల 2001-02 సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో అలనాటి గురువులను సన్మానించారు. ఆటపాటలతో అలరించారు. 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.

ఎప్‌సెట్ ఫలితాలలో లిటిల్‌ఫ్లవర్స్ ప్రభంజనం


విద్యార్థులతో లిటిల్ ఫ్లవర్ కళాశాల యాజమాన్యం

భద్రాచలం, మే 11(ఆంధ్రజ్యోతి): భద్రాచలం పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థులు ఆదివారం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఎంపీసీ విభాగంలో గుడుమసు జ్యోత్స్న ప్రియ 5955వ ర్యాంకు, మొహమ్మద్ సన తబస్సుమ్ 7283వ ర్యాంకు, దాట్ల దివ్య దర్శిని 10,067వ ర్యాంకు కవురు జహ్నవి 12,976వ ర్యాంకు, బాజీ మోక్షిత 14,998వ ర్యాంకు, తలబత్తుల ఎస్ఎస్‌హెచ్ వంశీధర్ 15,908వ ర్యాంకు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. అదే విధంగా అ గ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఒంటెద్దు గ్లోరీ 8,994వ ర్యాంకు, కుంజా సాయి పూజిత 12,673వ ర్యాంకు, దాసరి స్రావిక 17,611వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. విద్యార్థుల ను విద్యాసంస్థల ఆవరణలో డైరెక్టర్లు మాగం టి రమేష్‌బాబు, మాగంటి శ్రీనివాస వరప్రసాద్‌బాబు మెమెంటో అందజేసి సత్కారించారు. వారు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలో విద్యార్థులు 60మందికి పైగా ఎప్‌సెట్‌లో అర్హతను సాధించారని అన్నారు. ఈ విజయానికి కారుకులైన విద్యార్థుల తల్లితండ్రులు ఉపాధ్యాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్‌తో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు: ఎమ్మెల్యే పాయం

బూర్గంపాడు/పినపాక, మే 11(ఆంధ్రజ్యోతి): బూర్గంపాడు మండల పరిదిలోని సోంపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. బెస్‌మెట్ వరకు పూర్తి చేసిన వెంటనే లక్ష రుపాయలను లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

పినపాక (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందిస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు. ఆదివారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. నాణ్యతగా, త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం పలు ప్రైవేటు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఏడూళ్లబయ్యారం గ్రామపంచాయతీ, కొత్తరెడ్డిపాలెంలో ఉపాది హామీ పనికి వెళ్లి, గుండె పోటుతో మృతి చెందిన కీసర పెద్ద బ్రహ్మారెడ్డి మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాథం, నాయకులు కొర్సా ఆనంద్, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తోలెం కళ్యాణి, అర్జున్, కృష్ణ, బండారు సాంబశివరావు, ఆరె నవీన్, కొండేరు సందీప్, బడే కృష్ణ, గుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇల్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయం

ఇందిరమ్మ జాబితాలో అక్రమాలు

దుమ్ముగూడెం మే 11 (ఆంధ్రజ్యోతి): మండల ఇందిరమ్మ లబ్దిదారుల జాబితా తయారీలో అక్రమాలు జరిగాయని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివి నీల్ ఆరోపించారు. లక్ష్మీనగరం పార్టీ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్‌లోని ఓ వర్గం నాయకులు తమ స్వార్థం కోసం జాబితాలు రూపొందిస్తుండగా, ఎమ్మెల్యే వెంకట్రావు వాటిని సిఫారసు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల అభిప్రాయానికి విలువ లేకుండా అనర్హులతో కూడిన జాబితాలకు అధికారులు సైతం ఆమోదం తెలపడం ఏంటని ప్రశ్నించారు. ఈనెల 7న మంత్రి పొంగులేటి పర్యటనకు మండల స్థాయి నాయకులను దూరం పెట్టారని ఆరోపించారు. తెల్లం హరికృష్ణ, బైరెడ్డి శీతారామారావు, శీరపు అప్పలరెడ్డి, కనుబుద్ది దేవా, సిద్ది ప్రవీణ్, ప్రశాంతి, లావణ్య పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

జూలూరుపాడు, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండ్లరేవు గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోటీలను ఏర్పాటుచేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, నాయకులు దుద్దుకూరి మధుసూధన్‌రావు, నవీన్ రాథోడ్, లచ్చు నాయక్, జగన్, నిర్వాహకులు జి.శివ, శ్రీనివాస్, రాజేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

హెవీ వాటర్‌ప్లాంట్‌లో మాక్‌డ్రిల్

అశ్వాపురం మే 11(ఆంధ్రజ్యోతి): మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మణుగూరు హెవీవాటర్‌ప్లాంట్ లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఏదైనా ఆకస్మిక దాడి జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలను సీఐఎస్ఎఫ్ సిబ్బందికి వివరించేందుకు మాక్‌డ్రిల్ ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ ఆదివారం విలేకరులకు తెలిపారు. హెవీవాటర్‌ప్లాంట్ లో ఉద్యోగులు పనిచేసే ప్రదేశంలో, కుటుంబాలు నివసించే కాలనీల్లో అత్యవసర సమయంలో అలారం సిస్టమ్‌ను వినియోగించినప్పుడు పాటించాల్సిన నిబంధనల గురించి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అమిత్‌కుమార్, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ మధుప్రసాద్, సీఐఎస్ఎఫ్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

» ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు త్యాగరాజన్

రుద్రంపూర్, (సింగరేణి) మే 11 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) సీనియర్ ఉపాధ్యక్షుడు త్యాగరాజన్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను యాజమాన్యం దృష్టికి రాష్ట్రకనీస వేతన సలహామండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ తీసుకుపోవడంతో వాటిని పరిష్కరించేందుకు సీఎండీ బలరాం అంగీకరించినట్లు ప్రకటించారు. ఆదివారం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సొంతింటి కలను సహకారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిస్మస్ అయిన కార్మికుల సమస్యలను పరిష్కరించడంతోపాటు హైదరాబాద్‌లో నిర్మించనున్న సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మెడికల్ బోర్డులో మార్పులు చేసి కార్మికులకు వెసులుబాటు తెస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సింగరేణికార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సానుకూలంగా ఉందని తెలిపారు. సింగరేణిలో ఐఎన్‌టీయూసీని మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఆల్బర్ట్, ఉపాధ్యక్షులు పీతాంబరం, ఎండి. రజాక్, బ్రాంచా కార్యదర్శి లలిత లక్ష్మి, పరమేష్ యాదవ్, చిలక రాజయ్య, డేవిడ్ రాజ్, సీతారామరాజు, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ విస్తరణకు కృషి చేయాలి: సీపీఐ

కొత్తగూడెం, మే 11 (ఆంధ్రజ్యోతి): పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయడం ద్వార పార్టీ విస్తరణకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటరులో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్మికవర్గానికి, పేద ప్రజలకు అనునిత్యం సేవలందించేది కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీనేనన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐకి ఎదురులేదని, ప్రజలకు అందించిన సేవల ఫలితంగ రోజురోజుకు జనాదారణ పెరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, జి. వీరస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీను, ఎస్‌కే. ఫహీం, పాటి మోహన్, మాతంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

ఇల్లెందు టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చత్తీస్‌గడ్‌లో ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం న్యూడెమోక్రసీ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. న్యూడెమోక్రసీ రాష్ట్రనాయకులు ఆవునూరి మధు కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరీ, సీపీఐ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, సీపీఎం జిల్లా నాయకులు ఎస్‌ఏ. నబీ, టీడీపీ జిల్లా నియోజకవర్గ నాయకులు ముద్రగండ వంశీ, తుడుందెబ్బ జాతీయ అధ్యక్షురాలు రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చత్తీస్‌గడ్‌లో ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేసి మావోయిస్టులో శాంతి చర్చలుజరపాలని కోరారు. ఈ నెల 13న ఇల్లెందులో అఖిలపక్షాల ఆధ్వర్యంలోప్రదర్శన నిర్వహించనున్నట్లు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, కొప్పు సారంగ పాణి, డి. ప్రసాద్, వెంకటేశ్వర్లు, పూనెం రంగయ్య, నర్సింహారావు, మోకాళ్ల రమేష్,సీపీఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, మండల నాయకులు తాళ్లూరి కృష్ణ, మస్నెం మోహన్‌రావు, తుడుందుబ్బ జిల్లా అధ్యక్షులు దుర్గారు వీరభద్రం, కనక రామారావు, వట్టం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

డంపిగ్ యార్డును తొలగించాలి: సీపీఎం


ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

భద్రాచలం, మే 11(ఆంధ్రజ్యోతి): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి కూతవేటు దూరంలో కరకట్టపై పోస్తున్న చెత్త డంపింగ్ యార్డును పట్టణ శివారు ప్రాంతానికి తరలించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ముదిరాజ్ బజారు, సప్తాదిగువ, రామాలయం పరిసర ప్రాంతాల ప్రజలు కరకట్ట పైకి చెత్తను తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వీడాలని అన్నారు. పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో సేకరించిన చెత్తను కరకట్టపై పోసి తగలబెట్టడంతో పొగకమ్ముకుని రామాలయం, స్థానిక కాలనీల వైపు వ్యాప్తి చెందుతుందన్నారు. దీంతో భక్తులతో పాటు పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న కాలనీ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే చెత్త డంపింగ్ యార్డును పట్టణ శివారుకు తరలించాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బండారు శరత్‌బాబు, చుక్కా మాధవరావు, ధనలక్ష్మీ, సీత, హైమావతి, రమేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి నిరంతర కృషి: ఎమ్మెల్యే

దమ్మపేట, మే 11(ఆంధ్రజ్యోతి): మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళల కోసం, పేదల ఉన్నతికి అనేక పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని గండుగుపల్లిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 28మంది లబ్దిదారులకు వీటిని అందించారు. ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అపుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరుపదులు దాటిన అవ్వల వరకు అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో డీటీ వాణి, ఆర్ఐ వీరాస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.2



నాల్గోతరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పాషా


అధ్యక్ష, కార్యదర్శి పాషా, రాంరవి

భద్రాచలం, మే 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఎస్‌కే పాషా, కార్యదర్శిగా అజ్మీరా రాం రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డివిజన్ నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష క్యాదర్శుల సమక్షంలో భద్రాచలం డివిజన్ నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘంను ఏకగ్రీవంగా ఎన్నకున్నారు. అధ్యక్షుడిగా ఎస్‌కే. పాషా, సహాయ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్‌రావు, రాజశేఖర్, కార్యదర్శిగా అజ్మీరా రాం రవి, చంద్రశేఖర్‌ను సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

లక్ష్మీపురంలో మంత్రి సీతక్క పర్యటన


చిన్నారులను అశీర్వదిస్తున్న మంత్రి సీతక్క

బూర్గంపాడు, మే 11(ఆంధ్రజ్యోతి): బూర్గంపాడు మండల పరిదిలోని లక్ష్మీపురంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) ఆదివారం పర్యటించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిరెడ్డి కోటిరెడ్డి నివాసంలో జరిగిన కుమారుడు పంచెకట్టు వేడుక, కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. చిన్నారులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి బోనాల సమర్పణ

రామచంద్రాపురంలో ముగిసిన జాతర

జూలూరుపాడు, మే 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో పెద్దమ్మతల్లి జాతరలో భాగంగా మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. మూడు రోజులపాటు జరుగుతున్న పెద్దమ్మ తల్లి జాతర ఆదివారంతో ముగిసింది. చివరి రోజు ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండం కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఆదివాసీ మహిళలు బోనాలతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించి ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులను చెల్లించుకున్నారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.





రేపు పాలిసెట్ -2025 ప్రవేశ పరీక్ష

» జిల్లాలో 11 కేంద్రాలు ,3352 మంది విద్యార్థులు » జిల్లా కో-ఆర్డినేటర్ బండి శ్రీనివాస్

చుంచుపల్లి, మే11(ఆంధ్రజ్యోతి): పాలిసెట్ -2025 ప్రవేశ పరీక్ష మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, పరీక్షకు అన్నీ ఏర్పాట్లు చేశామని భద్రాద్రి జిల్లా కో-ఆర్డీనేటర్ , రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ ఆదివారం వివరాలు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 3352 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో-6, భద్రాచలం-2, మణుగూరు -3 మొత్తం 11 పరీక్షా కేంద్రాలుగా నిర్ణయించామన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించే పాలిసెట్ ప్రవేశ పరీక్షకు అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రెండు గంటల ముందుగానే చేరుకోవాలని సూచించారు. నిమిషం నిబంధన అమలులో ఉన్న నేపథ్యంలో సకాలంలో హాజరుకావాలని , ఆలస్యంగా ఎవరు వచ్చినా అనుమతించమని స్పష్టం చేశారు.



పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట పెన్సిల్, ఎరైజర్, షార్ప్‌నార్, బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ను, పరీక్ష హాల్ టిక్కెట్ తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. ఏ విధమైన ఎలక్ట్రానిక్ వస్తువులు క్యాలిక్యులేటర్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్ వంటివి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడవని అన్నారు. వేసవి నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలని అన్నారు.

సురేష్‌బాబు తోటమళ్లకు కవిరత్న జాతీయ పురస్కారం


పురస్కారం అందుకున్న సురేష్‌బాబు

భద్రాచలం, మే 11 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం పట్టణానికి చెందిన పిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు, కవి సురేష్‌బాబు తోటమళ్లకు కవిరత్న జాతీయ పురస్కారం లభించింది. ఏలూరులో మే 10, 11 తేదీల్లో జరిగిన శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ సాహితి సంబరాల్లో సురేష్‌బాబు తన కవిత గళం వినిపించారు. ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్, శ్రీశ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ సురేష్‌బాబుకు కవిరత్న జాతీయ స్థాయి పురస్కారాన్ని అందించి జ్ఞాపిక, సత్కరించారు. ప్రపంచ స్థాయిలో భద్రాద్రి ఖ్యాతిని చాటిన సురేష్‌బాబు తోటమళ్లను చర్ల మండల విద్యాధికారి, తేగడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పీవీ. రమణ అభినందించారు.